**ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్**

**(ప్రభుత్వ సంస్థ)**

*****

# కాంట్రీబ్యూటరీ పోస్టు రిటైర్‌మెంట్ మెడికేర్ పథకం (సీపీఆర్ఎంఎస్-ఎన్ఈ) (సవరణ) ముఖ్యాంశాలు

*****

ఎన్సీడబ్ల్యుఏ విశ్రాంత ఉద్యోగుల వైద్య సదుపాయం కోసం సింగరేణి యాజమాన్యం తేదీ. 01.04.2018 నుంచి కాంట్రీబ్యూటరీ పోస్టు రిటైర్‌మెంట్ మెడికేర్ స్కీమ్ - నాన్ ఎగ్జిక్యూటివ్ (సీపీఆర్ఎంఎస్-ఎన్ఈ) ను ప్రవేశపెట్టింది.

సీపీఆర్ఎంఎస్-ఎన్ఈ పథకంలో ఇప్పటి వరకు (అక్టోబరు 31, 2019) 11,714 మంది చేరారు. వారందరికీ ఆరోగ్య కార్డులు జారీ చేయడం జరిగింది.

ఈ పథకంలో చేరిన విశ్రాంత నాన్-ఎగ్జిక్యూటివ్ ఉద్యోగి/ఉద్యోగిని, అతని/ ఆమె యొక్క భార్య/ భర్త ఇద్దరికీ కలిపి జీవిత కాలంలో గరిష్టంగా రూ.5 లక్షల విలువైన వైద్య సదుపాయం పొందే వీలుంది. లబ్ధిదారుల్లో ఒక్కరే జీవించి ఉండి పథకంలో చేరిన పక్షంలో రూ.2.5 లక్షల వైద్య సదుపాయం పొందవచ్చు.

సింగరేణి యాజమాన్యంతో ఒప్పందం చేసుకున్న ఎంప్యానెల్ ఆసుపత్రులలో ఇప్పటికే 1670 మంది వైద్య సదుపాయం పొందారు. వీరి వైద్య సేవల వ్యయం రూ.15,25,64,960 కంపెనీ చెల్లించింది.

తేదీ.01.07.2016 కన్నా ముందు కంపెనీ సేవల నుంచి దిగిపోయిన విశ్రాంత ఉద్యోగులు సీపీఆర్ఎంఎస్ పథకంలో చేరేందుకు వీలుగా సీపీఆర్ఎంఎస్-నాన్ ఎగ్జిక్యూటివ్(సవరణ) పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది.

సీపీఆర్ఎంఎస్-నాన్ ఎగ్జిక్యూటివ్ (సవరణ) పథకంలో చేరడానికి ఫిబ్రవరి 29, 2020ని ఆఖరి గడువుగా నిర్ణయించారు.

**కాంట్రీబ్యూటరీ పోస్టు రిటైర్‌మెంట్ మెడికేర్ పథకం-నాన్ ఎగ్జిక్యూటివ్ సవరణ పథకంలో (సీపీఆర్ఎంఎస్-ఎన్ఈ) (సవరణ) చేరడానికి అర్హతలు:**

1. పదవీ విరమణ పొందిన ఉద్యోగులు
2. వైద్యపరమైన కారణాల వల్ల అన్‌ఫిట్ అయిన వారు
3. స్వచ్ఛంద పదవీ విరమణ ద్వారా సర్వీసు నుంచి వైదొలగిన వారు
4. 57 సంవత్సరాలు ఆపై వయస్సులో రాజీనామా చేసినవారు
5. కంపెనీ ఆన్ రోల్ లో ఉన్న సమయంలో ఉద్యోగి మరణించిన పక్షంలో ఆయన/ ఆమె జీవిత భాగస్వామి సీపీఆర్ఎంఎస్-ఎన్ఈ (సవరణ) కంట్రిబ్యూషన్ మొత్తాన్ని చెల్లించి పథకంలో చేరవచ్చు.
6. విశ్రాంత ఉద్యోగి మరణించిన పక్షంలో ఆయన/ ఆమె జీవిత భాగస్వామి పథకంలో చేరడానికి అర్హులు.
7. ఈ స్కీమ్ ప్రయోజనాలు పొందుతున్న విశ్రాంత ఉద్యోగి మరణించిన పక్షంలో అర్హులైన ఆయన/ ఆమె జీవిత భాగస్వామి పథకం ప్రయోజనాలను పొందవచ్చు.
8. ఆర్థికంగా పూర్తిగా తల్లిదండ్రులపై ఆధారపడిన దివ్యాంగ పిల్లలు కూడా ఈ పథకం కింద రూ.2.5 లక్షల వరకు వైద్య సేవలు పొందవచ్చు. ఇందు కోసం రూ.20 వేల సభ్యత్వ రుసుము చెల్లించాల్సి ఉంటుంది.

9. సీపీఆర్ఎంఎస్-ఎన్ఈ పథకంలో గతంలో కొంత మొత్తం చెల్లించి చేరిన సభ్యులు ఇదివరకు చెల్లించిన మొత్తానికి అదనంగా కలుపుకుని మొత్తంగా రూ.40 వేలు చెల్లించిన పక్షంలో సీపీఆర్ఎంఎస్-ఎన్ఈ (మాడిఫైడ్) పథకం ప్రయోజనాలను పొందుతారు. (ఉదారణకు గతంలో రూ.20 వేలు చెల్లించి సీపీఆర్ఎంఎస్-ఎన్ఈ లో చేరిన వారు ఇప్పుడు అదనంగా రూ.20 వేలు చెల్లించడం ద్వారా సవరణ పథకం సభ్యత్వ రుసుంను చెల్లించిన వాళ్లు అవుతారు. తద్వారా సీపీఆర్ఎంఎస్-ఎన్ఈ(సవరణ) పథకం ప్రయోజనాలను పొందవచ్చు)
10. ఇప్పటి వరకు ఈ పథకంలో చేరని విశ్రాంత ఉద్యోగులు రూ.40 వేల చెల్లించి తేదీ 29.02.2020 లోగా థకంలో చేరడానికి ఆఖరి అవకాశాన్ని కల్పించారు.
11. పదో వేజ్ బోర్డు సమయంలో (01.07.2016 తర్వాత) పదవీ విరమణ చేసిన/ కంపెనీ సేవల నుంచి వైదొలగిన అర్హులైన విశ్రాంత ఉద్యోగులు రూ.40 వేలు చెల్లించి ఈ పథకంలో చేరినట్లయితే.. వారి తరఫున యాజమాన్యం కాంట్రిబ్యూషన్ గా రూ.18 వేలను కంపెనీ సీపీఆర్ఎంఎస్ ట్రస్టులో జమ చేస్తుంది.
12. తేదీ 01.07.2016 కు ముందుకు కంపెనీ సేవల నుంచి దిగిపోయిన విశ్రాంత ఉద్యోగులకు యాజమాన్యం కంట్రిబ్యూషన్ చెల్లించదు.

## సీపీఆర్ఎంఎస్-ఎన్ఈ (సవరణ) పథకం ప్రయోజనాలు

1. విశ్రాంత ఉద్యోగి, వారి జీవిత భాగస్వామి వారి జీవిత కాలంలో రూ.8. లక్షల విలువైన గరిష్ట వైద్య సేవలు పొందవచ్చు. ఒకవేళ లబ్ధిదారుల్లో ఒకరు మరణించిన పక్షంలో జీవించి ఉన్న జీవిత భాగస్వామి పథకం ప్రయోజనాలను పొందే వెసులు బాటు ఉంది.
2. భార్యాభర్తలిద్దరూ 10వ వేజ్ బోర్డు సమయంలో పని చేసి రిటైర్ అయిన నాన్ ఎగ్జిక్యూటివ్ క్యాడర్ ఉద్యోగస్తులైన పక్షంలో ఇద్దరూ రూ.40 వేల చొప్పున మొత్తంగా రూ.80 వేలు చెల్లించాల్సి ఉంటుంది. వారిద్దరికీ రూ.8 లక్షల చొప్పున మొత్తంగా 16 లక్షల విలువైన వైద్య సేవలు పొందే అవకాశం ఉంటుంది.
3. దివ్యాంగులు వారి జీవిత కాలంలో గరిష్టంగా రూ.2.5 లక్షల విలువైన వైద్య సేవలు పొందవచ్చు.
4. ఇది వరకు సీపీఆర్ఎంఎస్-ఎన్ఈలో రూ.40 వేలు చెల్లించిన వారు ఎలాంటి దరఖాస్తు సమర్పించనవసరం లేకుండానే సవరించిన పథకం ప్రయోజనాలు పొందేందుకు అర్హులు అవుతారు.
5. గతంలో సభ్యత్వ రుసుం రూ.40 వేల కన్నా తక్కువ చెల్లించిన వారు మిగతా కంట్రిబ్యూషన్ చెల్లించడం ద్వారా సవరణ పథకం ప్రయోజనాలను పొందే వెసులుబాటు ఉంది.
6. గతంలో ప్రవేశపెట్టిన సీపీఆర్ఎంఎస్-ఎన్ఈ పథకంలో కొనసాగాలనుకునే వారు యథావిధిగా కొనసాగడానికి అవకాశం ఉంటుంది.
7. ఒకసారి పథకంలో చేరేందుకు సభ్యత్వ రుసుం చెల్లించిన తర్వాత దాన్ని వెనక్కి తీసుకోవడం కుదరదు.
8. వైద్య సేవలు పొందాలనుకునే వారు ముందే కంట్రిబ్యూషన్ మొత్తాన్ని చెల్లించి దరఖాస్తును సమర్పించాల్సి ఉంటుంది.
9. సీపీఆర్ఎంఎస్-ఎన్ఈ (సవరణ) పథకంలో చేరాలనుకునే వారు తేదీ 29.02.2020 లోగా నిర్దేశిత దరఖాస్తు ఫారం, సంబంధిత పత్రాలు, నిర్ణీత కంట్రిబ్యూషన్ డీడీతో గని / విభాగం / కార్పొరేట్ విభాగం అధిపతి కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుంది.

**ముఖ్య గమనిక:**

1. *పైన పేర్కొన్న వివరాలు. విశ్రాంత ఉద్యోగుల సౌకర్యార్థం ఇస్తున్న సంక్షిప్త సమాచారం మాత్రమే.. పథకానికి సంబంధించిన కచ్చితమైన, చట్టపరమైన అంశాలకు కంపెనీ జారీ చేసిన ఆంగ్ల భ్రమణికను(సర్క్యులర్)ను ప్రామాణికంగా తీసుకోవడం జరుగుతుంది.*
2. *సీపీఆర్ఎంఎస్ పథకంలో చేరిన సభ్యులకు జారీ చేసిన / చేయబోయే ఆరోగ్య కార్డులను దుర్వినియోగం చేసినా, మోసపూరితంగా ఉపయోగించినట్లు నిర్ధరణ అయిన పక్షంలో ఆరోగ్య కార్డును శాశ్వతంగా రద్దు చేయడమే కాకుండా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.*